ఆ రోజుని

అద్దంకి మాధవశాస్త్రి

ఆ రోజుని సెలవు. స్నానపానాదులు ముగించి, ఇంట్లోనే కూర్చున్నా. ఎక్కడికైనా పోదామంటే ఇంట్లో కదలనీయరు. అయినా, ఈ పెద్దవాళ్ల కేమిటో! సెలవుల్లో కూడా చదువుకో మనే గోల! మామూలు రోజులలో చదివింది చాలదూ? ఆరురోజులు చదివాక, విశ్రాంతిగా ఒక్కరోజు కూర్చుంటే ఆరోజునికూడా చదువేనా? మేష్టర్లుకూడా 'పెద్దవారే' కాబట్టి తమ జాతివారు వేపుకు తిన్నట్టే తామూ, హోమ్‌వర్క్ ఇత్యాదులచేత మనని బాధిస్తారు! మా లెక్కల మేష్టారు మంచివారు కాబట్టి సరిపోయింది, లేకపోతే మేము చచ్చేవాళ్లమే!

ఒక గర్జన వినిపించింది. ఆలోచనాప్రపంచాన్ని దాటి భూలోకంలో పడ్డాను. మా నాన్నారంటున్నారు: "ఏం చేస్తున్నావ్ రా, దొంగవెధవా? ఇలా సంగనాచిలా కూర్చుంటే నీకు చదువేం వస్తుందిరా? ఆ పక్కింటి భీమేశ్వరరావుని చూడు, ఎంతెలా చదువుకుంటున్నాడో, అతన్ని చూచి సిగ్గుతెచ్చుకో." గొంతు నొప్పెట్టిందేమో, ఇంక మానేసి తన 'వర్కు'లో ఉండిపోయారు. నాకు ఏడుపు వచ్చినంత పనయింది. లేకపోతే ఎవడో పుల్లయ్యా చదువుతున్నాడని నేనూ చదవడమేమిటి? పులినిచూచి నక్క వాతెట్టుకుందిట. వాడేదో రాక చదువుకొంటోంటే, వచ్చిన నన్నుకూడా చదవమనడం దేనికి? ఒకసారి మామేష్టారు భీమేశ్వరరావుని తిట్టారుకూడా, 'చవట వెధవా' అని. మరి నన్నెప్పుడూ తిట్టలేదు.

ఇలా గొణుక్కుంటూ, చేతికందిన సైన్సుపుస్తకం దగ్గరేసుకు కూర్చున్నాను. పోనీ, అలాగా చదువుకో నిస్తారా? అబ్బే! "పైకి చదవవోయ్, వెధవాయ్! ముత్యాలు రాలిపోవు" అని మళ్లీ కేక. నాకాయన్ని నమలి మ్రింగేద్దామన్నంత కోపం వచ్చింది. నా మానాన్ని నన్ను చదువుకోనీయక మళ్లా ఈ గొడవేమిటి? కాని తప్పదుగా! అందుచేత మొదలుపెట్టా!

"మనము బ్రతుకుటకు ఆహారము అవసరము. దీనిని 4 విధములుగ విభజించిరి........."

"పోనీ, అలాగైనా చదవనిచ్చావూ?" అంత గట్టిగా నేమిట్రా, కొంచెం నెమ్మది" అని మళ్లీ అభ్యంతరం. నాకీమాటు నిజంగా ఏడుపు వచ్చేసింది. ఏడుపు గొంతుకతోనే చదువుతున్నా, మెల్లిగా.

ఇంతలో మా అమ్మవచ్చి మా నాన్నార్ని భోజనానికి పిలిచింది. నా 'ఏడుపుచదువు' విని, ఆవిడ, "వెధవకి చదువుపేరు చెపితేనే ఏడుపు, ముక్కుమీదనే ఉంటుంది నీటికుండ" అని, తన మానాన్ని తను పోయింది.

హుఁ! నీటికుండ ముక్కుమీద నుంటుందట! వాళ్లకో? కోపం ముక్కుచివరనే ఉంటుంది! అందుకనే నన్ను మాటిమాటికీ తిడుతూంటారు, అనుకొన్నా నొకసారి. మా నాన్నారు భోజనానికి వెళ్లారు.

ఇంతలో మా చిన్నితమ్ముడు ఏడ్చాడు. ప్రతిరోజూ వాడి ఏడ్పునుచూసి విసుక్కునే నాకు ఆరోజుని అది ఘంటసాల సాంగ్ లాగ వినిపించింది. వెంటనే నేను వాడిని తీద్దామని లేవబోయాను. ఇంతలో మా అమ్మే కేకేసింది: 'వాడిని తీయరా' అని. సరే అడబోయిన తీర్థ మెదురైనట్లుందని, వెళ్లి వాడిని ఊర్కోబెట్టేవంకతో ఎత్తుకొని అవతలకు తీసుకుపోయా.

పగులగొట్టుచున్న తలనొప్పియా?

సారిడన్‌ను పుచ్చుకోండి

కీనిన్ యాస్పిరిన్‌గాని, మత్తు మందులుగాని లేవు-పుచ్చుకొన్న తరువాత నిరుత్సాహపరచే ఫలితములు కలుగవు. సారిడన్ నొప్పిని పోగొట్టును!

★ ఆ రోజుని ★

వాడు ఏడ్పు మానినప్పటికీ, ఇంటి కెళ్తే చదవవలసి వస్తుందని అక్కడే వాడిని తిప్పుతూ ఒక పావుగంటకి ఇల్లుచేరా. ఈలోపున మా నాన్న గారు భోజనంచేసి ఇవతలకొచ్చారు. ఇంకొక అయిదునిమిషాలలో ఆఫీసుకు పోతారు. తరవాత మన్ని చదవమని అడిగే వాళ్లుండరు.

అందుచేత, ఆ కాస్తసేపూ, బుద్ధిమంతుడల్లే కూర్చుని, పైకి దీక్షగా మృదుమధురస్థాయిలో చదువు మొదలెట్టాను. నా "భక్తి" తెలుసునేమో, ఆయనకి, పదిలెక్కలు "హోమ్ వర్క్" ఇచ్చి వెళ్ళి పోయారు. నాకు చచ్చినంత పని యింది.

మా అమ్మ భోజనానికి పిలిచింది. వెళ్లి కానిచ్చి వచ్చా. ఓ! ఇంక మనకి స్వేచ్ఛ! ఆవిడ నాన్నగారితో "రిపోర్టు" ఇవ్వకుండా పుస్తకం ముందరేసుకుని కూర్చుంటే చాలు. కాని నాన్న గారు ఇచ్చిన లెక్కలు చేయద్దూ!

మెల్లిగా లెక్కలు ముందరేసుకుని కూర్చున్నా. అన్ని లెక్కలూ వచ్చేశాయికాని రెండు రాలేదు. వాటికి మెల్లిగా అన్సర్లు కిట్టించి

సజీవ క్లోరోఫిల్ గల అద్భుత క్రొత్త టూత్‌పేస్ట్ కోలినాస్‌తో

రోజంతా శ్వాస దుర్గంధమును పోగొట్టుడు...దంత క్షయమును, సామాన్య చిగుళ్ల బాధలను ఆపుడు



మీరు యింకా క్లోరోఫిల్‌ను వాడ నారంభించ లేదా?

భారత దేశంలోకి వచ్చిన కొద్ది వారములలోనే ఎక్కువ ఎక్కువమంది జనులు సజీవ (యాక్టివ్) క్లోరోఫిల్‌గల "కోలినాస్" టూత్‌పేస్టను కొంటున్నారు. ఈ ప్రకృతిసిద్ధమైన అద్భుత ఆకుపచ్చ పదార్థము శ్వాస దుర్గంధములను ఆపును, చిగుళ్ల జబ్బులను నయము చేయును, దంత క్షయమును ఆపుటలో సహకరించును.

ఈ అద్భుత క్లోరోఫిల్ మీ నోటిలో పనిచేయుటకుగాను దానిని వాడి, సామాన్య చిగుళ్ల బాధలను నయంచేయుటలోను దుర్గంధములను పోగొట్టుటలోను దీనికిగల విశేష శక్తివలని ప్రయోజనమును పొందండి. లక్షలాది అమెరికను కుటుంబములో వాడుక వల్ల ఈ ఫలితములు రుజువైనవి. సజీవ క్లోరోఫిల్‌గల 'కోలినాస్'ను నేడే వాడ నారంభించుడు!

'కోలినాస్' చిరునవ్వులో ఆరోగ్యం అగుపడుతుంది!

భారత దేశములో తయారుచేయువారు:
జ్యాఫ్రే మ్యానర్స్ అండ్ కం. లి, మ్యాగ్నెట్ హౌస్, డౌగల్ రోడ్డు, బొంబాయి 1
ట్రేడ్ మార్కు సొంతదార్లు:
వైట్ హాల్ ఫార్మకాల్ కంపెనీ, న్యూయార్క్, ఎన్. వై., యు. ఎస్. ఏ

2000 అమెరికన్ దంతరోగులు క్లోరోఫిల్ యొక్క సత్ఫలితములను నిరూపించుచున్నారు.

నాలుగు సంవత్సరముల పరిశోధన, 2000 అమెరికన్ దంత రోగులపై యింతకుముందెన్నడు జరుపబడని అత్యంత పెద్ద పరిశీలనవల్ల రుజువైనదేమంటే, క్లోరోఫిల్ గల డెంటల్ క్రీమ్:

చిగుళ్ల సామాన్య జబ్బులన్నిటిని అరికట్టును. నోటి దుర్గంధములను ఒక రోజంతా లేకుండా చేయును. దంత క్షయ క్రిములను అమోఘంగా నాశనంచేయును.

మీ దంతవైద్యుడు యీ ఫలితములను నిర్ధారణచేయును.

* సజీవ క్లోరోఫిల్ అంటే ఏమిటి?

క్లోరోఫిల్ అనేది మొక్కలను నవనవనగా ఆకుపచ్చగా ఉంచే పదార్థము. అది మీ శరీరమునకు ఉపయోగపడుటకు ముందు ఒక శాస్త్రీయ పద్ధతిలో అది నీళ్లలో కరుగ గల్గునట్లు చేయబడాలి. అట్లు క్రమ పరుపబడిన తరువాత యిది సజీవ క్లోరోఫిల్ అని పిలువబడుతుంది... క్రొత్త కోలినాస్ టూత్‌పేస్టు అంత అద్భుతంగా పని చేయుటకు యీ పదార్థమే కారణం.

పొడి బ్రష్ మీద అరంగుళమే చాలు

GK 7129

వేసేశాను. ఇంక హాయి! నన్నెవరూ అడగరు.

ఎక్కడికైనా పోదామనుకున్నాను. కాని అమ్మ పంపించదు. అంచేత ఏదో మస్కా కొట్టాలి. రామూగాడి ఇంటికిపోతే ఏదైనా చేసుకోవచ్చు. వాడింట్లో ఎంత అల్లరిచేసినా తిట్టరుకూడా. "లెక్కలు చేసుకోవాలి" అనే వంకతో బయలుదేరి వాడింటికి వెళ్లాను.

నన్ను చూడగానే వాడు వచ్చి లోపలకు తీసికొని వెళ్లాడు. వాడికొక ప్రత్యేకమైన గది ఉంది. అందులో కూర్చున్నాం. వాడింట్లో సినిమా వేయడానికి అన్నీ ఉన్నాయని వాడే చెప్పాడు ఒకసారి. అందుచేత ఆవిషయం నేనే కదిపాను. సరేనన్నాడు. ఒక అద్దం తెచ్చి ఎండలో సూర్యుడికి ఎదురుగా పెట్టి, ఆవెలుగుని గోడమీద పడేటట్లు చేశాడు. భూతద్దం వెనకాల ఫిలిం ముక్కలు పెట్టి గోడమీద బొమ్మలువేశాడు. బలే సరదాగా ఉంది. ఇలాగ మా ఇంట్లో చేసుకోనిస్తేనా, అనుకున్నాను. ఆలస్యం అయితే అమ్మ తిడుతుందని పోతానని చెప్పి వచ్చేశాను.

ఇంట్లో అడుగు పెట్టేటప్పటికి 'ఘుమఘుమ' వాసనలు కొడుతున్నాయ్. తీరాచూస్తే ఎప్పుడూ టిఫిన్ చేయని అమ్మ ఆరోజుని మైసూర్ పాక్ చేస్తోంది. అబ్బ! అదంటేనాకు బలే ఇష్టం. ఆవిడ నన్నుపిలిచి "నువ్వు బాగా చదువుకుంటే నీకు ఎక్కువ పెడతా" నంది. చంకలు గుద్దుకుంటూపోయి, మైసూరుపాకుమీది భక్తి కొద్దీ చదువు మొదలుపెట్టాను. అప్పుడు 'వినాయకుడి మీద భక్తా, ఉండ్రాళ్లమీద భక్తా' అనే సామెత జ్ఞాపకం వచ్చింది. నవ్వుకున్నా. మా అమ్మ వచ్చి ఇన్ని మైసూరుపాకులు ప్లేట్లో తెచ్చి నాదగ్గర పడేసింది. శుభ్రంగా అవన్నీ తినేసి మళ్లా 'మొక్కుబడి చదువు' మొదలు పెట్టాను.

సాయంత్రం అయినా ఇంకా చదువుతూండడం చూసి మా అమ్మ, "పాపం! ఇంకేం చదువుతావురా, లేనాయనా! పోయి ముఖం అదీ కడుక్కుని మంచి బట్టలేసుకుని కూర్చో, ఎక్కువచదవడం మంచిది కాదు" అంది. అప్పుడు నాకా విడని ఎలా పూజించాలో తెలియలేదు. వెంటనే ఆవిడ ఆజ్ఞానుసారం ముఖప్రక్షాళనం చేసి, మంచి బట్టలేసుకుని కూర్చున్నా.

అయిదు అయ్యేసరికి మా నాన్నారు వచ్చేశారు. నాకు ఆశ్చర్యం వేసింది. ప్రతీరోజూ ఏడు దాటితేనే కాని రాని ఆయన, ఈ రోజున ఐదింటికే వచ్చారు మరి! రాగానే "లెక్కలన్నీ చేశావా?" అన్నారు. "ఆఁ!" అని పుస్తకం ఆయన కిచ్చాను. పోయి మంచి నీళ్లు తెమ్మన్నారు. దానికోసం లోపలికి వెళ్లగానే అక్కడ మా అమ్మ అప్పుడే వంటంతా సిద్ధంచేసి బట్టలుకట్టుకుని తయారై కూర్చుంది. మా తమ్ముడికి కూడా 'మేకప్' చేసింది. నాకు అదంతా అయోమయం లాగుంది. వెళ్లి మంచినీళ్లు నాన్నారికి ఇచ్చేసరికి ఆయన శుభ్రంగా ముఖం కడుక్కుని బట్టలేసుకుంటున్నారు. గ్లాసుఖాళీచేసి, ఆయన, "ఒకరిక్షా పిలు" అన్నారు. నేను పిల్చా. అమ్మను, నన్ను అందులో ఎక్కమని, రిక్షావాడితో ఏదో చెప్పి, తాను సైకిలెక్కి వెళ్లిపోయారు. ఆరిక్షావాలా మమ్మల్ని సినిమాహాలువద్ద వదిలాడు. మా నాన్న గారప్పుడే టిక్కెట్లుకొని రెడీగా ఉన్నారు. రిక్షావాడిని డబ్బులిచ్చి పంపించేశారు. అందరం సినిమా చూశాము.

రాత్రి ఇంటికివచ్చాం. భోజనం చేసి పడకేశాను. మా అమ్మా, నాన్నార్ల కబుర్లు వినిపించాయ్. అమ్మంటోంది నేను బాగా చదివాననీ, తాను మైసూరుపాకు చేసి పెట్టాననీ. మానాన్నగారు నేను లెక్కలు బాగా చేశాననీ, మా మేష్టారు తనతో నేను మంచివాడినన్నారనీ చెప్పారు. నాపుట్టినరోజుకి మంచిబట్టలు కొన్నానని అమ్మకి చూపిస్తున్నారు. పక్కమీదినించే నేనూ చూశా. చాలా బాగున్నాయి. మా అమ్మా, నాన్నగారూ చాలా మంచివారనుకున్నాను. అలాగే మైసూరుపాకు, సినిమాలని తల్చుకుంటూ నిద్రపోయాను, ఆరోజుని. ★